# అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 7, (క్విక్ టుడే):** అంగన్వాడి కేంద్రాల పని చేసే సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సిఐటియు యుటిఎఫ్ డిమాండ్ చేసింది. టీచర్స్ కు రెండు లక్షలు, హెల్పర్స్ కు లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన దీక్షలో భాగంగా ఆదివారం రెండో రోజు కొనసాగిన దీక్ష శిబిరాన్ని సిఐటియు యుటిఎఫ్ నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా అంగన్వాడీలతో ప్రభుత్వం పని చేయించుకుని ఉత్తి చేతులతోటి ఎటువంటి పెన్షన్ లేకుండా అతి తక్కువ రిటైర్మెంట్ ఇచ్చి ఇంటికి పంపించడం సరైనది కాదని అన్నారు. దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పిల్లలను ఇల్లు ఇల్లు తిరిగి పిల్లలను తీసుకువచ్చి వారికి బాత్రూం వచ్చిన టాయిలెట్ వచ్చిన తీసుకెళ్లి కడిగి విద్య బుద్ధులు నేర్పిఈ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పిల్లలను తీర్చిదిద్దినటువంటి ఘనత అంగన్వాడీలదేనే అన్నారు. వారు అడుగుతున్నావి 40 సంవత్సరాలు పనిచేసినటువంటి ఉద్యోగం చేసే సమయంలో చాలీచాలని వేతనాలు ఇవ్వలేదనీ, దిగిపోయేముందన్నా చట్టపరమైన న్యాయబద్ధమైన రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని అడగడంలో న్యాయం ఉందని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలన్నారు. అంగన్వాడీలా దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం అంగన్వాడి హెల్పర్స్ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ.. అక్టోబర్ 2023లో 24 రోజులు సమ్మె చేసిన కాలంలో అంగన్వాడీల టెంట్లు దగ్గరకు వచ్చి మాట్లాడినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు అనేక వాగ్దానాలు ఇచ్చారని ఇచ్చినటువంటి వారు ఏ ఒక్కటి పరిష్కారం చేయట్లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమ్మె కాలంలో అంగన్వాడీలకు హామీ ఇచ్చిందని ఆ హామీ ప్రకారమే సమ్మెను విరమించామని అలాంటి హామీలను ఇప్పుడు వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చవలసిన అవసరం ఉందన్నారు. పెన్షన్ సౌకర్యంతో పాటు వాలంటరీ రిటైర్మెంట్ సౌకర్యం కల్పిస్తామని ఈ ఒప్పందంతో సమ్మె విరమించామని అన్నారు. సమ్మె కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి మంత్రి సీతక్క దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఈ డిమాండ్ల అమలు కోసం ఇప్పటికే కమిషనరేట్ ఏ డబ్ల్యూ ఆఫీస్ ప్రాజెక్టుల వద్ద ధర్నాలు అనేకం చేసినప్పటికీ ఏ ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికైనా న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం జీవో జారీ చేసేంతవరకు రిలే దీక్షలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, జి.పద్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే.సత్య, సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, అంగన్వాడి జిల్లా నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.విజయశీల. రాంబాయి రిటైర్మెంట్ అయ్యే హెల్పర్స్ తిరుమల బాయమ్మ లక్ష్మీనరసు చిట్టమ్మ నిర్మల ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా విభాగం కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 7, (క్విక్ టుడే):** కొత్తగూడెం మున్సిపల్ శాఖ పరిధిలోని కిన్నెరసాని నీటిపథకం విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు మున్సిపల్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో కిన్నెరసాని వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ప్రథమ మహాసభ ఆదివారం కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ.. కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ హెల్త్ కార్డులు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని వీరి శ్రమకు తగిన వేతనం అమలు చేయాలనీ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో అనారోగ్యం పాలుకాకుండా యూనిఫామ్ అందజేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ మహాసభలో కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, సీపీఐ నాయకులు నెరేళ్ల శ్రీనివాస్, పల్లపోతు సాయి, కార్మికులు గోపి, సురేష్ కార్మికుల పాల్గొన్నారు. అనంతరం యూనియన్ నూతనక కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రబెల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా శివకుమార్, చాట్ల శైలు, ప్రధాన కార్యదర్శిగా రఫీ, సహాయ కార్యదర్శులుగా నాగభూషణం, కోశాధికారిగా మధుకర్ రెడ్డితో పాటు మరో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



# అభివృద్ధిలో పీర్జాదిగూడ ఆదర్శం

### మౌలిక సదుపాయల కల్పనకు పెద్దపీట ◆నియోజకవర్గం అభివృద్ధికి కృషి

### శ్రీ సాయి నగర్ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**పీర్జాదిగూడ, జూలై 7, (క్విక్ టుడే న్యూస్) :** మౌలిక సదుపాయల కల్పన,అభివృద్ధిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు పీర్జాదిగూడ ఆదర్శంగా నిలిచిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ యందు నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు దిక్సూచిగా నిలించిందన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంట్,ఫ్లై ఓవర్లు, ఐటి, ఫార్మ, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది. ద
మిషన్ భగీరథ ద్వారా రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రతి గడపకు మంచి నీరు అందించిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల



అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, అలవాల దేవేందర్ గౌడ్, జావీద్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు బాలరాజు, వెంకన్న,శ్రీనివాస్, కిరణ్, మల్లం వెంకటేష్ గౌడ్,సాయి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు బింగి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న

# బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలి

### సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జులై 7. (క్విక్ టుడే న్యూస్) :** రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం రాష్ట్ర నాయకులుమిరియం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మునుగోడు మండల పరిధిలోనికల్వకుంట్ల గ్రామంలో మునుగోడు నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను బడ కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. నిరంకుశత్వ, మతోన్మాదం రాజకీయాలు భారతదేశానికి ప్రమాదం అని ప్రజలు తీర్పు చెప్పారని, మూడోసారి అధికారం వచ్చినటువంటి మోడీ ప్రభుత్వానికి ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పునుశిరసా వహించి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. 'నీట్ ' పేపర్ కు లీకేజీ కారణమైన కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి, కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలన్నారు. నేటికీ మణిపూర్ మంటలు ఎగిసి పడుతున్న ఆ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి నాగ, కుకీజాతుల మధ్యశాంతిని నెలకొల్పాలన్నారు. వ్యవసాయానికిసంబంధించి దేశంలోని రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంఎన్నికల ముందు ఏటా 2000 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ అమలు చేయకుండా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా నిరుద్యోగులను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం 3 నేరా చట్టాలను తక్షణమే రద్దు చేయాలన్నారు.





రాష్ట్ర ఫెడరల్ విధానాన్ని అనుసరించి రాజకీయాలతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. రాజ్యాంగసంస్థలైనఈడి , సిబిఐ ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర సంస్థలుగా ఉండే విధంగా చూడాలన్నారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ శక్తుల నుండి విడిపించి ప్రభుత్వరంగంలో ఉంచాలన్నారు. భారతీయ పౌరసత్వ చట్టాలు అన్నిటిని గౌరవించి భిన్నత్వంలో ఏకత్వని కాపాడాలని ఆయన కేంద్ర ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ– ప్రజా సంఘాల నిర్మాణం అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులతుమ్మలవీరారెడ్డి బోధించారు. క్లాస్ ప్రిన్సిపల్ గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జునమాట్లాడారు. డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అయిత గొని విజయ్ కుమార్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుచాపల మారయ్య, నాంపల్లి చంద్రమౌళి, మండల కార్యదర్శిలు మిర్యాల భరత్, ఏర్పుల యాదయ్య, వరికుప్పల ముత్యాలు, బొట్టు శివకుమార్, జెర్రిపోతుల ధనంజయగౌడ్, నారగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శేషజీవితం సంతోషంగా గడపాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 7, (క్విక్ టుడే):** ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు కార్మికుల శేషజీవితం సుఖమయం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. కొత్తగూడెం మున్సిపల్ శాఖలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన మర్రి లక్ష్మిని ఆదివారం ఉర్దూఘర్ నందు జరిగిన





కార్యక్రమంలో ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ మర్రి లక్ష్మి 35 సంవత్సరాలు మున్సిపల్ శాఖలో విధులు నిర్వహించి ఉత్తమమైన సేవలందించారని ఆమె అనుభవాన్ని మున్సిపల్ శాఖ భవిష్యత్లో వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ శాఖా నుంచి లక్ష్మికి రావాల్సిన టర్మినల్ బెనిఫిట్లు త్వరితగతిన అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్, సిపిఐ నాయకులు అల్లి హనుమంతు, అల్లి రాఘవులు, అల్లి శేఖర్, ముత్తమ్మ, రాందాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలి

### ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి



**అనంతపురం ప్రతినిధి జూలై 7 క్విక్ టుడే న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చేరుటకు డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. ఆ నోటిఫికేషన్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును ఎత్తివేస్తున్నట్టు తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంభరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు కోసం బీకాం జనరల్ కోర్సును చాలామంది విద్యార్థులు చదవడానికి శ్రద్ధ చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ తొలగిస్తున్నట్లు ప్రకటిస్తూ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగిస్తున్నారు. అలా చేయడంవల్ల ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు లేక మూతపడుతున్నటువంటి పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ లో కనపడతా ఉంది. ఈనెల 10వ తేదీ నుంచి డిగ్రీ ప్రవేశాలకు కౌన్సిలింగ్ జరుగుతున్న సందర్భంగా ఇప్పటికి ఆన్లైన్లో రిజర్వేషన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ ఆప్షన్ కనిపియడం లేదు. కానీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో మాత్రం బీకం జనరల్ కోర్స్ సాక్ష్యం కనబడతా ఉంది.. కావున దీనిపైన తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలని కోరుచున్నాము. ఈనెల 10వ తేదీ నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్న సందర్భంగా ఇప్పటిలోపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా బీకాం జనరల్ కోసం కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అండగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 7, (క్విక్ టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడ జాతి అభివృద్ధి చెందాలి

### కతాల గూడ లో పాపన్న విగ్రహానికి భూమి పూజ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జులై 7. (క్విక్ టుడే న్యూస్) :** బహుజన యుద్ధ వీరుడు గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నల్గొండ పట్టణంలోని 11వ వార్డు కతాల గూడెంలో నిర్మించడానికి ఆదివారం నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పాలకూరి సంతోష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడ జాతి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. గౌడు, కల్లుగీత కార్మికులకు వైన్ షాపు టెండర్లలో 50 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పించాలని, కల్లుగీత వృత్తి రక్షణ కోసం కల్లుగీత కార్మిక సంఘాలకు ఐదు ఎకరాల భూమి ఇచ్చి తాటి, ఈత వనాల పెంపు కోసం ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దాతల సహకారంతో రెండు నెలల్లో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు పజ్జూరి ప్రదీప్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దండెంపల్లి సత్తయ్య గౌడ్, దండెంపల్లి అనిల్ గౌడ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య గౌడ్, పజ్జూరి పరమేష్ గౌడ్, పజ్జూరి సైదులు గౌడ్ ,బొడిగ జానయ్య గౌడ్, ప్రవీణ్ గౌడ్, మధుగౌడ్, నరసింహ గౌడ్, గోపిగౌడ్, సతీష్ గౌడ్, శివగౌడ్, రాజు గౌడ్, చింటూ గౌడ్, శ్రీను గౌడ్, యాదయ్య గౌడ్, సన్నీ గౌడ్,బాలు గౌడ్, దేవేందర్ గౌడ్, నగేష్ గౌడ్, ఐలయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేసినందుకు ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు

### చెన్నూరు మండల కాంగ్రెస్ నాయకులు అయిత హేమవంతరెడ్డి



**చెన్నూర్, జూలై 07. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూరు మండలంలోని భీమారం జోడు వాగుల వద్ద రోడ్డు మరమ్మతుల కోసం కేంద్ర మంత్రి తో మాట్లాడి 80 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఆదివారం రోజు చెన్నూరు కాంగ్రెస్ నాయకులు అయిత హిమంత రెడ్డి భీమరం సంబంధించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి పనులను పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ. ఎంపీ ఎమ్మెల్యే చొరవతో ఈ రోడ్డుకు మరమ్మత్తులు జరుగుతున్నాయని టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో ఈ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చెన్నూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. అందులో భాగంగానే శుక్రవారం రోజున పెద్ద పెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి జోడు వాగుల సమీపంలో చెడిపోయిన రోడ్డును, బ్రిడ్జ్ పరిశీలించి అధికారులను పిలిపించుకుని వారి సలహాలతో దగ్గరవుండి పనులను ప్రారంభించారన్నారు. పనులు ప్రారంభించిన రెండు రోజులలోనే రోడ్డుపైన ఉన్న గుంతలు పూడ్చి వాహనదారురాలకు, ప్రజలకు ఇబ్బంది కాకుండా వెలువెంటనే మనమత్తులు చేయించారు. ఎమ్మెలే, ఎంపీ, ప్రజలకు అందుబాటులో ఉండి ఎవరికి కష్టంవచ్చిన వెంటనే స్పందించి వారి కష్టాలను తీర్చే ఆపద్బాంధవులు వారికి చెన్నూరు నియోజకవర్గం ప్రజలు కృతజ్ఞత తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశం




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 7, (క్విక్ టుడే):** వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశం అన్నారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలతో టిబి జాయింట్ డైరెక్టర్ రాజేశం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి జాయింట్ డైరెక్టర్ కు వివరించారు. వైద్యశాఖ అధికారులను ఎంపీడీవోలను పంచాయతీ సెక్రెటరీలను వారి పరిధిలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానకాలంలో మలేరియా మెదడు వాపు డెంగీ చికున్ గున్యా టైఫాయిడ్ డయేరియా అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా ప్రతి కాలువను శుభ్రంగా ఉంచడం ప్లాస్టిక్ ను తొలగించడం బ్లీచింగ్ ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఆకు కూరలు కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని ఉడికించిన ఆహారాన్ని తినాలని అన్నారు. ఫీవర్ సర్వే చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని విద్యార్థులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అదేవిదంగా విద్యార్థులకు నెల కు ఒకసారి వైద్య పరీక్షలు చేయు విధంగా వైద్య శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాల్సిందిగా టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశంను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, డిటిసిఓ శ్రీనివాస్, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి సుకృత, జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమోషన్లలో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను వెంటనే భర్తీ చేయాలి

### శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూలై 7. ( క్విక్ టుడే న్యూస్) :** యు టి ఎఫ్ భవన్ లో టిఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడినారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖలో చాలాకాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు మరియు ప్రమోషన్లను, సమర్ధవంతంగా, అన్ని కోర్టు కేసులను పరిష్కరించి వేగంగా, విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి జరిపించినందున ప్రభుత్వానికి, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతాభినందనలు తెలిపా రు.అయితే స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో ఒకేఉపాధ్యాయునికి రెండు లేదా మూడు పోస్టుల్లో ప్రమోషన్ కి అర్హత ఉన్నందున ప్రమోషన్ల తర్వాత నాన్ జాయినింగ్ పోస్టులు చాలా మిగిలిపోయాయి, వీటిని కూడా ప్రస్తుత ప్రమోషన్ లిస్ట్ నే కొనసాగిస్తూ అన్ని ఖాళీలను ప్రభుత్వం చొరవ తీసుకొని, ఇదే మాసంలో నింపినట్లైతే విద్యాశాఖలోని అన్ని పాఠశాలల్లో ఎలాంటి ఖాళీలు లేకుండా ఉంటుందని కోరారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు, సర్వీస్ పర్సన్లు లేక శుభ్రత కొరబడిందని, గ్రామపంచాయతీలు ప్రభుత్వ పాఠశాలల శుభ్రతను పట్టించుకోవట్లేదని, పాఠశాలలు ప్రారంభమై ఒక నెల కావస్తున్నందున ప్రతి పాఠశాలకి సర్వీస్ పర్సన్ ను లేదా స్కావెంజర్ను తక్షణమే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. అన్ని పాఠశాలలకు వెంటనే నియమించాలని . 5000 పిఎస్ హెచ్ఎం పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేయాలని. మిగిలిపోయిన గెజిటెడ్ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని.. పండిట్, పిటి పోస్టులకు అప్ గ్రేడేషన్ పూర్తయినందున, మిగిలిన పోస్టులను కామన్ సీనియార్టీ ప్రకారం నింపాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు బక్కా శ్రీనివాసాచారి,ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ అరుణ, జిల్లా కార్యదర్శులు సిహెచ్ రామలింగయ్య, ఎం శ్రీనివాస్ రెడ్డి, గేర నరసింహ, రాసమల్ల రమాదేవి, నలపరాజు వెంకన్న, ఎం మురళయ్య, యాదగిరి, సంస్కృతిక కమిటీ కన్వీనర్ గిరి యాదయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్లా మధుసూదన్ రెడ్డి,ఆడిట్ కమిటీ సభ్యులు తాటికాయల నరసింహమూర్తి, అకాడమిక్ కమిటీ కన్వీనర్ పగిడిపాటి నరసింహ నరసింహమూర్తి, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



## టిడిపి రాష్ట్ర కమిటీ సమావేశానికి తరలివెళ్లిన నాయకులు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జులై 7. ( క్విక్ టుడే న్యూస్ ) :** తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సమావేశం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశం లో పాల్గొనడం కోసం నల్గొండ నియోజకవర్గం ఇంచార్జి యల్ వి యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లరు . హైదరాబాదుకు తరలి వెళ్లిన వారిలో పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కూరెళ్ల విజయ్ కుమార్, కార్యదర్శి, ఎంకేఐ సిద్ధిక్, నాయకులు గోగుల నాగరాజు, బక్కతోళ్ల ఇస్తారి, మహేశ్వరం గోపాల్, దాడి మధుసూదన్ రెడ్డి, భూతం వెంకటయ్య, కంచనపల్లి క్రాంతి, తులం సత్తయ్య, ఆడేం తిరుపతయ్య తదితరులు తరలి వెళ్లడం జరిగింది.






# మహిళలపై హింస పెరుగుతోంది

## మంచిర్యాల జిల్లాలో 5 మంది మహిళలు ఆత్మహత్య

## దాసరి రాజేశ్వరి ఐద్వా జిల్లా గౌరవాధ్యక్షురాలు

చెన్నూర్, జూలై 07. క్విక్ టుడే న్యూస్ : మంచిర్యాల జిల్లాలో మహిళలపై రోజురోజుకు హింస పెరిగిపోతున్నది. గడిచిన నెల రోజుల్లో 5 మంది మహిళలు జిల్లాలో ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగింది. చెన్నూర్ మండల అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) జనరల్ బాడీ సమావేశం బండారి రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా దాసరి రాజేశ్వరి ఐద్వా జిల్లా గౌరవ అధ్యక్షురాలు హాజరయ్యి మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతున్న తప్పుడు విధానాల ఫలితవల్ల మహిళలపై హింస పెరిగిపోతున్నది. ఉద్యోగాలు లేక తాగుడుకు, గంజాయికి, జూదానికి అలవాటుపడిన మగవాళ్ళు మహిళలను హింసించే పద్దతి జిల్లాలో పెరిగిపోయింది. పని స్థలాల్లో మహిళలకు గౌరవం ఇవ్వడం లేదు. పురుషులకు ఒక కూలి,మహిళలకు ఒక కూలి అనే పేరుతో మహిళల శ్రమను కూడా తక్కువ చేసి చూస్తున్నారు. తాము ఎదుర్కొంటున్న బాధలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక మహిళలు సతమతమైపోతున్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొచ్చిమని చెప్పుతున్న పాలకులు మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టలేకపోతున్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) చెన్నూర్ మండల జనరల్ బాడీ సమావేశం అనంతరం ఐద్వా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. చెన్నూర్ మండల నూతన కమిటీ మేడి రాజేశ్వరి మండల గౌరవాధ్యక్షురాలు, బండారి రాజేశ్వరి అధ్యక్షురాలు బోగే నాగజ్యోతి ప్రధాన కార్యదర్శి. రాతిపల్లి సంధ్య కోశాధికారి, తుమ్మ రేణుక, గావిడి భూదేవి ఉపాధ్యక్షులు. జడల యామిని, కామెర సరిత సహాయ కార్యదర్శి. కమిటీ సభ్యులు బొడ్ల సరిత, బోయిరే రమదేవి, ఎస్కే సహన బేగం, మద్ది శంకరమ్మ, గార్లను ఎన్నుకోవడం జరిగింది.

# అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

## సిఐటియు యుటిఎఫ్ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 7, (క్విక్ టుడే):** అంగన్వాడి కేంద్రాల పని చేసే సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సిఐటియు యుటిఎఫ్ డిమాండ్ చేసింది. టీచర్స్ కు రెండు లక్షలు, హెల్పర్స్ కు లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన దీక్షలో భాగంగా ఆదివారం రెండో రోజు కొనసాగిన దీక్ష శిబిరాన్ని సిఐటియు యుటిఎఫ్ నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా అంగన్వాడీలతో ప్రభుత్వం పని చేయించుకుని ఉత్తి చేతులతోటి ఎటువంటి పెన్షన్ లేకుండా అతి తక్కువ రిటైర్మెంట్ ఇచ్చి ఇంటికి పంపించడం సరైనది కాదని అన్నారు. దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పిల్లలను ఇల్లు ఇల్లు తిరిగి పిల్లలను తీసుకువచ్చి వారికి బాత్రూం వచ్చిన టాయిలెట్ వచ్చిన తీసుకెళ్లి కడిగి విద్య బుద్ధులు నేర్పిఈ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పిల్లలను తీర్చిదిద్దినటువంటి ఘనత అంగన్వాడీలదేనే అన్నారు. వారు అడుగుతున్నావి 40 సంవత్సరాలు పనిచేసినటువంటి ఉద్యోగం చేసే సమయంలో చాలీచాలని వేతనాలు ఇవ్వలేదనీ, దిగిపోయే ముందన్నా చట్టపరమైన న్యాయబద్ధమైన రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని అడగడంలో న్యాయం ఉందని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలన్నారు.

అంగన్వాడీలా దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం అంగన్వాడి హెల్పర్స్ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ అక్టోబర్2023లో 24 రోజులు సమ్మె చేసిన కాలంలో అంగన్వాడీల టెంట్లు దగ్గరకు వచ్చి మాట్లాడినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు అనేక వాగ్దానాలు ఇచ్చారని ఇచ్చినటువంటి వారు ఏ ఒక్కటి పరిష్కారం చేయట్లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమ్మె కాలంలో అంగన్వాడీలకు హామీ ఇచ్చిందని ఆ హామీ ప్రకారమే సమ్మెను విరమించామని అలాంటి హామీలను ఇప్పుడు వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చవలసిన అవసరం ఉందన్నారు. పెన్షన్ సౌకర్యంతో పాటు వాలంటరీ రిటైర్మెంట్ సౌకర్యం కల్పిస్తామని ఈ ఒప్పందంతో సమ్మె విరమించామని అన్నారు. సమ్మె కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి మంత్రి సీతక్క దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఈ డిమాండ్ల అమలు కోసం ఇప్పటికే కమిషనరేట్ ఏ డబ్ల్యూ ఆఫీస్ ప్రాజెక్టుల వద్ద ధర్నాలు అనేకం చేసినప్పటికీ ఏ ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికైనా న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం జీవో జారీ చేసేంతవరకు రిలే దీక్షలు కొనసాగుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, జి.పద్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే.సత్య, సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, అంగన్వాడి జిల్లా నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.విజయశీల. రాంబాయి రిటైర్మెంట్ అయ్యే హెల్పర్స్ తిరుమల బాయమ్మ లక్ష్మీనరసు చిట్టమ్మ నిర్మల ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో

# సమస్యలను పరిష్కరించాలి

## ఎస్ఎఫ్ఐ నాయకులు రాచేపల్లి సూర్య ప్రకాష్



**అనంతపురం జులై 7 క్విక్ టుడే న్యూస్ :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్స్ సమస్యలు తెలుసుకోవడం కోసం జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ సర్వే నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు సింగనమల మండల కేంద్రంలో ప్రభుత్వ సంక్షేమ



హాస్టలను పరిశీలించి విద్యార్థులని అడిగి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. గత 8 నెలల నుంచి పెండింగ్లో ఉన్న సంక్షేమ హాస్టల్స్ మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలనీ ,ప్రస్తుతం పెరిగిన ధరలు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలను, శిథిల వ్యవస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ భవనాలను మరమ్మత్తులు చేయించాలని, అద్దె భవనంలో ఉన్న సంక్షేమ సంక్షేమ హాస్టల్స్ కు నూతన భవనాలు నిర్మాణం చేయాలనీ అదేవిధంగా హాస్టల్స్లో ఇన్వెర్టర్స్ ఏర్పాటు చేయాలనీ,సంక్షేమ హాస్టల్స్ లో సీజన్ వ్యాధులకు సంబంధించిన మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ఇలా ఎన్నో సమస్యల నడుమ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని వీటన్నిటిని పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ గా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, టోనీ, బాబా ఫక్రుద్దీన్ ,గౌతమ్, గంగాధర్, ఆదిత్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అద్దె బస్సు డ్రైవర్లకు ఆర్టీసీ రిక్రూట్‌మెంట్‌లో అవకాశం కల్పించాలి

## సిఐటీయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 7, (క్విక్ టుడే):** ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లు ను పర్మినెంట్ చేసి నూతనంగా రిక్రూట్మెంట్ జరుగుతున్న డ్రైవర్లకు 50 శాతం అద్దె బస్సు డ్రైవర్లకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని బస్టాండ్ ఎదుట చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అద్దె బస్సులను నడుపుతూ అతి తక్కువ వేతనాలతో ఆర్టీసీకి సేవ చేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే పర్మిట్ చేయాలని నూతనంగా డ్రైవర్ల ఉద్యోగాలు నోటిఫికేషన్ జారీ చేసిన సందర్భంగా 50 శాతం ఉద్యోగాలు అద్దె బస్సు డ్రైవర్లకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ డి.వీరన్న, అద్దె బస్సు యూనియన్ గౌరవ అధ్యక్షులు భూక్య రమేష్, సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు, కత్తి నరసింహ రావు, ఉపేష్ సంజీవరావు, సతీష్, వీరభద్రం రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలికల వసతి గృహంలో చెట్ల పెంపకం



**అనంతపురం ప్రతినిధి జులై 7 క్విక్ టుడే న్యూస్ :** బీసీ బాలికల వసతి గృహంలో ఆదివారం చెట్లు నాటే కార్యక్రమం మరియు గ్రంథాలయము ఏర్పాటు చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి కుష్బూ కొఠారి, జిల్లా డిఎల్డిఓ అధికారిని ఓబులమ్మ, అనంతపురం డివిజన్ సహాయ సంక్షేమ అధికారిని సుభాషిణి, అనంతపురం హెచ్డబ్ల్యుఎస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మస్తాన్, హెచ్ డబ్ల్యు ఎస్ గౌరవాధ్యక్షులు మారుతి ప్రసాద్, వసతి గృహ సంక్షేమ అధికారిని మాధవి లత పాల్గొన్నారు. చెట్లు నాటడం అనంతపురం జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లోనూ, జిల్లా అంతట చెట్లు నాటి వాటిని ఒక వ్యక్తికి దత్తత ఇస్తూ ప్రమాణము చేయిస్తూ ప్రతిజ్ఞ పత్రాన్ని ఆ వ్యక్తికి అందజేస్తూ చెట్లపట్ల ఒక బాధ్యతను పెంచుతున్నటువంటి కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే వసతి



గృహం నందు గ్రంథాలయానికి పుస్తకాలను అందజేసిన సుభాషిణికి కృతజ్ఞతలు తెలియజేశారు. పిల్లలందరూ విద్యార్థులందరూ పుస్తకాలను బాగా చదివి విజ్ఞాన వంతులు కావాలని, మంచి స్థాయికి ఎదగాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## పీర్జాదిగూడలో స్టార్ ఫిట్‌నెస్ జిమ్‌ను ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్

**పీర్జాదిగూడ, జూలై 7, (క్విక్ టుడే న్యూస్) :** నిత్యం వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడం సాధ్యమవుతుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలోని బుద్ధానగర్‌లో ఆదివారం ఆయన స్టార్ ఫిట్‌నెస్ జిమ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన జిమ్‌లో కలియతిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అందరూ బిజీ సమయాన్ని గడుపుతూ వ్యాయామం చేయడం నిర్లక్ష్యం చేస్తున్నారని దీనివల్ల శారీరక రుగ్మతలకు దారితీస్తోందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు ఏనాడో చెప్పారని, ప్రతి ఒక్కరూ దానిని పాటించాలని సూచించారు. పీర్జాదిగూడలో స్టార్ ఫిట్‌నెస్ జిమ్ ఏర్పాటు చేయడాన్ని ఆయన ఆయన






అభినందించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, కౌడె పోచయ్య, సింగిరెడ్డి పద్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు. వీరందరినీ స్టార్ జిమ్ యజమాని జావేద్ శాలువాలతో సత్కరించారు.

# పీర్జాదిగూడలో భారీగా అక్రమ నిర్మాణాల కూల్చివేత





## ప్రభుత్వ భూమిలో చేపట్టిన ఇళ్లు, బహుళ అంతస్తులపై చర్యలు

## నిర్మాణాలు కూల్చివేయడంతో లబోదిబోమంటున్న బాధితులు

## భారీ పోలీస్ బందోబస్తు నడుమ కొనసాగిన కార్యక్రమం

పీర్జాదిగూడ, జూలై 8, (క్విక్ టుడే న్యూస్) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి ఐశ్వర్య, సత్యనారాయణపురం కాలనీల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు కూల్చివేశారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు భారీగా కూల్చివేత చర్యలకు పాల్పడ్డారు. దాదాపు 15 ఇండ్లు, బహుళ అంతస్తుల భవనాలపై కూల్చివేతలకు ఉపక్రమించారు. సాయి ఐశ్వర్య కాలనీలోని రోడ్ నెంబర్ 24, 25, సత్యనారాయణపురం కాలనీలోని రోడ్ నెంబర్ 14, 15లలో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఈ అక్రమ కట్టడాలను అధికారులు పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేశారు. ప్రభుత్వ భూముల్లో తమకు ఇండ్లు నిర్మించుకోవడానికి ఎందుకు అనుమతి ఇచ్చారని బాధితులు లబోదిబోమంటున్నారు. ఇండ్లు, బహుళ అంతస్తులు నిర్మాణం పూర్తయిన తర్వాత కూల్చడమేంటని అధికారులను ప్రశ్నించారు. రాజకీయ కక్షలతో తమకు నష్టం వాటిల్లుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో మేడిపల్లి తహసీల్దార్ హసీనా బేగం, సీఐ గోవర్ధన్ రెడ్డి, ఆర్ఐ సహా భారీగా పోలీసులు పాల్గొన్నారు.















# సుధీర్‌రెడ్డి రాజకీయ కక్ష సాధింపు..




## పీర్జాదిగూడ మేయర్ జక్కవెంకట్ రెడ్డి

## పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత

**పీర్జాదిగూడ, జూలై 8, (క్విక్ టుడే న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అధికారం పార్టీ నాయకుల ఆగడాలు పెచ్చుమీరాయని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాజకీయంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పార్టీ మారకపోవడంతోనే నిర్మాణాలను కూల్చివేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని తెలిపారు. అధికారం ఉన్నామని కాకుండా, అభివృద్ధిలో పోటీపడాలని కోరారు. కూల్చివేతలను అడ్డుకునే యత్నం చేయబోగా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో బురదలోనే కూర్చుని ఆందోళన చేపట్టారు. సుధీర్‌రెడ్డి దౌర్జన్యం ఇంతటితో ఆపాలని, లేదంటే తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.





సింగరేణి వారసుతి పెంపు

సింగరేణి వారసుతి పెంపు

# సంక్షేమ ౦ద లి

సరు ర్షం

# సంక్షేమ ౦ద లి

సరు ర్షం

సింగరేణి వారసుతి పెంపు

సింగరేణి వారసుతి పెంపు